నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | జూలై 15, 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో బోడగుట్ట తండాకు చెందిన అంగోత్ రాక్ని(56) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యనాయక్, మాతుర్య నాయక్, మోహన్ దాస్, పాండు, లక్ష్మణ్, ప్రవీణ్, బాలు, లక్ష్మణ్, సోంలా, రవి, కిస్త్యా, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన



బాలానగర్ : బాలానగర్ మండలం జాతీయ రహదారి నుండి జడ్చర్ల మండలం గంగాపూర్ వరకు 58 కోట్ల రూపాయల వ్యయంతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం చేయనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యేజనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు.గౌతపూర్, బోడ జానంపేట, పెద్దరేవెళ్లి. తిరుమలగిరి. కొండేడ్.పెద్దదిరాల ,చిన్నాదిరాల. కోడుగల్. గంగాపూర్ కల్వకుర్తి రోడ్డు వరకు డబుల్ రోడ్డు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన.రాజాపూర్ మండల కేంద్రం నుండి మల్లేపల్లి, ఇదిగానిపల్లి, కల్లేపల్లి గ్రామాల మీదుగా రంగారెడ్డి గూడ గ్రామం వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డు ఎమ్మెల్యే చొరవతో డబుల్ రోడ్డు కాబోతోంది.ఈ డబుల్ రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.ఈ శంకుస్థాపన కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు

ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పిలిస్తే పలికే నాయకుడు మల్లురవిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.పార్టీ సిద్ధాంతల కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం ఎంతో పాటుపడుతున్నారని అన్నారు. సీనియర్ నేతగా గుర్తింపు పొంది ఎంతోమంది యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మల్లురవి భవిష్యత్‌లో మరెన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్,నాయకులు బెక్కరి అనిత, లింగంనాయక్, అజ్మత్అలీ, ఆవేజ్ అహ్మద్,నాగరాజు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ వాయిదా వేయండి

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



రాష్ట్రంలోని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరువల్ల నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సర్కారు ఉద్యోగాల భర్తీ హర్షనీయమైన నిరుద్యోగుల డిమాండ్లు, విజ్ఞప్తులు పరిగణలోకి తీసుకొని సానుకూలంగా స్పందించి డీఎస్సీని వాయిదా వేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల భర్తీ విషయంలో తీసుకుంటున్న విషయంలో స్వాగతిస్తూ ప్రిపరేషన్ విషయంలో సమయం లేదన్నారు. పరీక్షలకు ఎక్కువ సమయం లేనందున,టీచర్ ఉద్యోగులకు సంబంధించి సిలబస్ బాగా పెరిగినందని, వాయిదా వేయాలని ఆయన కోరారు. పదేళ్లపాటు ఉద్యోగాల కోసం వేచి ఉండటంతో నిరుద్యోగ యువతలో ఆత్రుత ఆందోళన పెరిగాయి, వరుస పరీక్షల నిర్వహణ షెడ్యూలు ఇప్పటికే ప్రకటించిన పోటీ పరీక్షలపై నిర్ణయించుకోలేని స్థితిలో నిరుద్యోగులు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వ పరంగా స్పందించడం లేదా ఉద్యమాలు చేపడుతున్న సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యను పరిష్కరించి ముందుకు వెళ్లాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

బీటీ రోడ్డు వేశారు.. సీసీ రోడ్డు మరిచారు

- గుంతల మయంగా రోడ్లు
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండలం జాతీయ రహదారి నుండి వీరన్నపల్లి వరకు 11 కోట్ల 50 లక్షల విలువ చేసే బీటీ రోడ్డు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో మంజూరైయింది. అమ్మ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఆగిపోయింది. డబుల్ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ముద్దాయి చెరువు పైన వంతెన నిర్మించకపోవడం, కల్వర్టులు ఏర్పాటు చేయకపోవడం ఉడిత్యాల గ్రామంలో సీసీ రోడ్డు వేయకపోవడంతో ప్రయాణికుల సైతం వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ ఇంజనీర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఈ పనులు జరుగుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. బాలానగర్ జాతీయ రహదారి నుంచి ఈరన్నపల్లి వరకు వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై అధికారులు చర్య తీసుకోవాలని ప్రయాణికులు కొరారు. బీటీరోడ్డు వేసి సంవత్సరం గడిచినప్పటికీ మరమ్మతులు చేయకపోవడంతో బీటీ రోడ్డు గుంతల మయం అయిందన్నారు. బాలానగర్ నుంచి మహబూబ్‌నగర్ నవాబ్‌పేట వెళ్లే వాహనాల దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

యాంకి గ్రామానికి బస్సు ప్రారంభం

నవ తెలంగాణ- నర్వ

యాంకి గ్రామస్తుల వినతి మేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్పందించి యాంకి గ్రామము నుండి నర్వ మండల కేంద్రానికి బస్సును మంజూరు చేయించారు.ఈ మేరకు ఆదివారం యాంకి నుంచి నర్వ కు కొత్త బస్సును ప్రారంభించారు.తమ గ్రామస్తుల సమస్యలు విని విద్యార్థుల చదువులు కోసం గ్రామానికి బస్సును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి,మండల అధ్యక్షుడు చెన్నయ్య కి యాంకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతీ రోజు ఈ బస్సు ఉదయం స్కూలు విద్యార్థులను తీసుకెళ్లే సమయానికి ఉదయం 8.30 నుండి 9.00 గంటల మధ్యలో వస్తుందన్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు



విశ్రాంతి ఉద్యోగులపై వివక్ష

- చెల్లించని నాలుగు కరువు భత్యాల బకాయిలు
- ఎంప్లాయిస్ హెల్త్ స్కీం కింద నగదు రహిత చికిత్స చేయాలి
- కానరాని టీజీ ఇన్సెంటివ్
- ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- నేడు కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగస్తుల ఆందోళన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలికంగా కృషిచేసిన ఉద్యోగుల పట్ల రిటర్మెంట్ అయిన తర్వాత కనీస గౌరవం ఇవ్వడం లేదు. పెన్షన్లను మొదటి తారీకున జమ చేయడం తప్ప మిగతా ఏ సమస్య ను మానవ కోణంలో పరిష్కారం చేయడం లేదు. బీఆర్ఎస్ పాలనలో పెండింగ్‌లో ఉన్న హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ గత ఎనిమిది నెలలుగా ఆందోళనలు, విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ రిటైర్ అయిన రెండు లక్షల 86 వేల మంది ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 87 వేల మంది విశ్రాంతి ఉద్యోగులున్నారు. విశ్రాంతి సమయంలో ఎలాంటి ఒత్తడి లేకుండా మానసికంగా ప్రశాంతంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు. నేటి ఉద్యోగస్తులకు అంతటి భాగ్యం దొరకడం లేదు. కరువు భత్యాలు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వర్తించకపోవడం వెల్నెస్ సెంటర్ల ఏర్పాటు తదితర అనేక అంశాలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీరి సమస్యలు పరిష్కారం చేయాలని వివిధ రాజకీయ పార్టీలు సైతం కోరుతున్నాయి.

పెన్షనర్లకు ఇవ్వాల్సిన నాలుగు కరువు భత్యాలను కొంతకాలంగా పెండింగ్‌పెడుతూ వస్తున్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో నగదురహిత చికిత్స చేయాలని వీరు కోరారు. యూనివర్సిటీలు జీహెచ్ఎంసి ఎయిడెడ్ విద్యాసంస్థలు మార్కెటింగ్ శాఖలో సైతం పెన్షనర్లకు ఈ హెచ్ఎస్ ను వర్తింపజేయాలని కోరుతున్నారు. వీరు అనారోగ్యాల బారిన పడిన సమయంలో పూర్తిస్థాయి చికిత్స అందించడానికి అన్ని వసతులతో కూడిన వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లును మూడు నెలల్లోనే విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను సత్వరం చెల్లించాలని కోరారు. గత పాల కులు మంజూరు చేసిన ఐదు శాతం ఐఆర్ 20 శాతానికి పెంచాలని పీఆర్సీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని వారు తెలిపారు. పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా డైరెక్టరెట్ ఏర్పాటు చేయాలంటున్నారు. గతంలో 398 రూపాయలు నిర్ణీత వేతనంతో పనిచేసి రిటైర్ అయిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్స్ కల్పించాలి విశ్రాంతి ఉద్యోగులకు టీజీ గౌరవ ఇన్సెంటివ్ ఇవ్వాలి.ప్రతి జిల్లాలో పెన్షనర్లు కూర్చోవడానికి ఒక విశ్రాంతిభవనం నిర్మించాలని వారు కోరుతున్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఉద్యోగస్తులు ఆందోళన చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా. కలెక్టరేట్ల ముందు జరిగే నిరసన దీక్షను చేపట్టనున్నారు.

నాలుగు కరువు భత్యాలను విడుదల చేయాలి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్దారుల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకులు నాలుగు కరువు భత్యాలను దాటవేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పెన్షన్దారులపై కనికరం చూపాలి. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతాం.

ఎన్ కిష్టయ్య ,
తెలంగాణ ప్రభుత్వ పెన్షన్దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం చేయబడ్డ నాటి నుంచి రిటైర్డ్ అయ్యేదాకా ప్రజలకు వీరు చేసిన సేవలు మరువలేని.కొందరు సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేస్తే మరికొందరు విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అలుపెరుగని కృషి చేస్తారు. మరికొందరు శాంతిభద్రతల సమస్యల పరిష్కారం కోసం నిద్రాహారాలు మాని కాపలా ఉంటారు. ఇన్ని సేవల అనంతరం వీరు రిటైర్ అయిన తర్వాత వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష కనబరుస్తున్నాయి. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం విశ్రాంతి ఉద్యోగులు గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకులకు చెవికి ఎక్కడం లేదు. అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా కరువు భత్యాల విడుదల కోసం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని వారు పిలుపునిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

ఏరికోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇన్సెంటర్లపై వివక్ష చూయిస్తోంది.తొమ్మిది నెలలు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెదవి విప్పడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కరువు భత్యాలని విడుదల చేయాలి. ఇంకా ఈహెచ్ఎస్‌ను యూనివర్సిటీ కాలేజీ లెక్చరర్స్‌కు జీహెచ్ఎంసికి వర్తింపచేయాలి.

సుధాకర్ రావు, జేఏసీ తెలంగాణ. రాష్ట్ర

క్యాపిటల్ లిస్టులను అణచడానికి ఎమర్జెన్సీ

- 50 ఏళ్ల తర్వాత సావిధాన్ దివాస్ పేరుతో కాంగ్రెస్ పై బీజేపీ కుట్ర
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబెదుల్లా కొత్వాల్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇందిరా గాంధీ పాలనలో రాజ్యాంగ రక్షణ ,సంక్షేమ పథకాల విస్తృత అమలు, బ్యాంకుల జాతీయం, రాజ్యభరణాల రద్దును జీర్ణించుకోలేని క్యాపిటల్ లిస్టుల నుండి దేశాన్ని రక్షించుకునేందుకే ఎమర్జెన్సీ విధించవలసి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1975 సంవత్సరంలో ఇందిరా గాంధీ భారత ప్రధాన మంత్రిగా దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా రాజ్యభరణాలను రద్దుచేసి బ్యాంకులను జాతీయం చేయడంతో దేశంలోని పెట్టుబడి దారులు ఒక్కసారిగా ప్రజలను రచ్చ కొట్టి ప్రభుత్వంపై కుట్రలు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. ఇందిరా గాంధీ పాలనలోని అర్బన్ సీలింగ్ చట్టం, భూ రక్షణ చట్టం,తీసుకువచ్చిందని తెలిపారు.దేశంలో బడా పెట్టుబడిదారుల కొనసాగుతున్న కొంతమంది తన సంపద ఎక్కడ పేదలకు పంచవలసి వస్తుందో అనే భయంతో గుజరాత్ లో అల్లర్లు సృష్టించడం, జయప్రకాష్ నారా లాంటి వారు ప్రభుత్వాన్ని కూల్చుతామని ప్రకటించడం, పాకిస్తాన్ యుద్ధం ప్రకటించడం, అదే సమయంలో అలహాబాద్ కోర్టు ఇందిరా గాంధీ ఎన్నిక చల్లదని ప్రకటించడం అంశాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించడాల్సి వచ్చిందని తెలిపారు. ఎమర్జెన్సీ తరువాత వచ్చిన ఎన్నికలలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మెజార్టీతో భారీ ఓట్ల శాతం అధికారంలోకి వచ్చిందని వారు గుర్తు చేశారు.

ఆ తర్వాతి కాలంలో దేశంలోని అనేకమంది మేధావులు సామా జికవేతలు రాజ్యాంగ పరిరక్షణ వ్యక్తులు ఎమర్జెన్సీ నిర్ణయాన్ని సమర్థించారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం దేశ హెూం శాఖ అధికారికంగా సావిధాన్ దివాస్ భారత ప్రభుత్వ రాజ్యాంగ అత్యధినముగా జరపడవని గజిట్ విడుదల చేయడం ఇది ప్రజాస్వామ్యం పాలనకు విరుద్ధమని ఆరోపించారు. బీజేపీ పాలనపై ప్రజలలో వ్యతిరేకత మొదలైన దాని మళ్లీ నిలబెట్టుకునేందుకు దేశంలో మత ఘర్షణ సృష్టించేందుకు 50 ఏళ్ల తర్వాత బీజేపీ ఈ అంశం తెరపైకి తెచ్చిందని వారు అన్నారు. బీజేపీ ప్రభు త్వంపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటం ప్రజలలో పెరుగుతున్న బలాన్ని చూసి ఈ పేరుతో కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టెందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు అభ్యుదయ వాదులు వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అత్తర్, మీడియా సెల్ కన్వీనర్ సిజెబెనర్, బెక్కరి అనిత, లింగం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మరికల్- ఆత్మకూరు రోడ్డు



నవ తెలంగాణ- మరికల్

మరికల్ నుంచి ఆత్మకూరు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. రైల్వే బ్రిడ్జిపై, పొలాలకు వెళ్లే రైతులు కన్మనూరు టర్నింగ్ దగ్గర రోడ్డుపై గుంతలు నీరు నిలిచి వ్యవసాయదారులకు రాత్రిపూట వెళ్లేటప్పుడు గుంతలు ఉంటాం చాలా ఇబ్బంది ఉందని వ్యవసాయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రయాణికులకు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే జంకుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి వెంటనే ఈ రోడ్డును మరమ్మత్తుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులను గత సంవత్సరం నుంచి సంప్రదించగా వారం లోపల పనులు మొదలు చేస్తామని అంటున్నారే తప్ప రోడ్డు మరమ్మత్తులు మాత్రం చేయడం లేదు. రోడ్డుపై గుంతలు కంకర తేలి ఉండడం వల్ల ద్విచక్ర వాహన దారులు ఎన్నోసార్లు కింద పడి గాయాల పాలయ్యాన ఘటనలు చాలా ఉన్నాయి. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

"మా వాట మాకేనంటూ" గళమెత్తిన బీసీలు

- తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీసీలు తమ అస్థిత్వాన్ని తాము వెతుక్కుంటూ తమ హక్కుల సాధన కోసం తండ్లాడుతున్న సందర్భంలో వారికి అండగా బీసీ విద్యావంతులు, ఆలోచనాపరులు, బీసీ కవులు, రచయితలు బహుజన ఉద్యమ రూపకల్పన చేయవలసిన సందర్భం ఆసన్నమైందని ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ పేర్కొన్నారు. పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో ఆదివారం జరిగిన " ధిక్కార " కవితా సంకలన ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్వీయ రాజకీయ అస్తిత్వమనే భావజాల ఆయుధం అందించినట్లుగానే ఇప్పుడు బడుగుల సాధికారిక ఉద్యమానికి భావజాల వేదికను రూపొందించాల్సిన బాధ్యత బీసీ మేధావులు తీసుకోవాలన్నారు. బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయ పోరాటానికి, ఉత్పత్తి కులాలన్నింటిని ఏకం చేసే పనిలో బీసీ కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులు ఒక్కటిగా నిలిచి కదలాలన్నారు. బీసీలను ఓటు యంత్రాలుగా మార్చి 77 ఏళ్లుగా పాలనను కొనసాగిస్తున్న పాలకుల నైజాన్ని తెలియజేస్తూ ఊరువాడలను ఏకం చేయాల్సిన పనిని బీసీ ఉద్యమకారులు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అందుకు సిద్ధం కాకపోతే బీసీల నుంచి నిరసనను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. బీసీ కులగణనకు సంబంధించిన పనిని ఇప్పటివరకు ఆచరణరూపం తీసుకోలేదని బీసీలు ఆవేదనతో ఉన్నారన్నారు. బీసీల హక్కుల సాధనకు ఎవరు ఎంతవరకు నిలుస్తారన్న విషయాన్ని బీసీలు గమనిస్తున్నారని జూలూరు తెలిపారు. " ధిక్కార " పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖ రచయిత, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కృషిసల్పిన గొప్ప మేధావన్నారు. జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికారం లభిస్తుందన్న పూలే వాక్కులు నేటికీ ఆచరణీయమన్నారు. దేశంలో కులవివక్షను తొలిసారిగా ఎలుగెత్తి చాటడమే కాకుండా దాని నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన లుంబిని పాఠశాల డైరెక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఆధునిక సామాజిక భారత నిర్మాత మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి అక్షరజ్ఞానాన్ని అందించి బాల్యవివాహాలను నిర్మూలన చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. సావిత్రి బాయి పూలేకు చదువు చెప్పించి ఆమెతోనే పాఠశాలలను నెలకొల్పిన సామాజికవేత్త అని అన్నారు. పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పుస్తక సమీక్ష చేస్తూ " ధిక్కార " కవితా సంకలనంలోని 156 కవితలు మహాత్మా జ్యోతిరావు పూలే వ్యక్తిత్వాన్ని, సామాజిక ఉద్యమ స్వరూపాన్ని చక్కగా ఆవిష్కరించాయన్నారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కవులున్నారన్నారు. సాంఘిక, సాంస్కృతిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడని కవులు పూలేను అభివర్ణించారన్నారు. ఒక్కొక్క కవిత ఒక్కో రీతిలో ఆలోచింపజేస్తుందన్నారు. పుస్తక సంపాదకులు వనపట్ల సుబ్బయ్య, కవులు నాగవరం బాలరాం, వహీద్ ఖాన్, కందికొండ మోహన్, బోల యాదయ్య, కొప్పోలు యాదయ్య, ఖాజామైనోద్దీన్, గన్నోజు శ్రీనివాసాచారి, విఠలాపురం పుష్పలత, కర్నాటి రఘురాములుగౌడ్, అంబటి భానుప్రకాష్ తదితరులు కవితాగానం చేశారు.



యువకుడి నాలుకకు సర్జరీ

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈఎన్టీ వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా ఒక యువకుడికి సాధారణ జీవితాన్ని ప్రసాదించారు. యువకుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన చందు. 18 ఏళ్ల యువ కుడికి నాలుక అతుక్కు పోయి చిన్నప్పటినుండి మాట్లాడలేని పరిస్థితి. ఆర్థిక స్తోమత లేక తల్లిదండ్రులు తమ కుమారుని అలాగే వదిలేశారు. అయితే కుమారుడు యుక్త వయసు రావడం మాట్లాడలేని పరిస్థితి ఉండ డంతో కష్టంగా మారింది. దీంతో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఈఎన్టీ వైద్య నిపుణులను సంప్రదించారు. దీంతో యువకుడు పరిస్థితిని గమనించిన ఈ ఎన్ టి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భరద్వాజ్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ గాయత్రి శస్త్ర చికిత్స చేయుటకు ముందుకు వచ్చారు. తన సహచర డాక్టర్లతో కలిసి యువకుడి నాలుకకు విజయ వంతంగా శాస్త్ర చికిత్స చేసి అతుక్కుపోయిన నాలుకను వేరుచేసి యువకుడిని సరిగ్గా మాట్లాడే విధంగా చేశారు. అనంతరం యువ కుడి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపారు. ఇలా ఉండగా ఇలాంటి శస్త్ర చికిత్సలు చేయ టానికి నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో ఈఎన్టీ విభాగానికి ప్రత్యేకంగా వసతులు లేకున్నా కూడా ఆసుపత్రి సూపరింటెండ్ రఘు ఆధ్వర్యంలో విజయవంతమైయ్యింది. డాక్టర్ భరద్వాజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గాయత్రిను అభినందిస్తున్నారు.

ప్రజల దాహార్తి తీరుస్తున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ- పెబ్బేరు

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజల దాహార్తి తీరుస్తున్నారని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శ్రీరంగాపూర్ మండలంలోని కంబలాపురం గ్రామంలో గత కొద్ది కాలంగా గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని రాజశేఖర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య గ్రామ యువకులతో కలిసి ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం కంబాలాపురంలో బోరు వేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మల్లు రవి జన్మదిన వేడుకలు



పెబ్బేరు: పెబ్బేర్, శ్రీరంగాపూర్ మండలాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మల్లురవి ఇంట్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి పెబ్బేరు, శ్రీరంగాపూర్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్‌సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, బీరం రాజశేఖర్ రెడ్డి, రంజిత్ కుమార్, రాములు యాదవ్,ఎల్లారెడ్డి, మోతె రాములు, మాజీ ఎంపీటీసీ సునీతా రాధాకృష్ణ పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఆధ్వర్యంలో మల్లు రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్‌చేసి వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- పుట్టా అంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆదివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) శానిటైజేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం గాంధీనగర్‌లోని మహిళా కమ్యూనిటీ హాల్లో గడ్డం కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఒకే కాంట్రాక్టర్ ఉండొచ్చని, దాంతో కొత్త కార్మికులు రావాల్సి ఉంటుందన్నారు. సంవత్సరానికోసారి టెండర్ జరిగితే కాంట్రాక్టర్ మారితే వారు కార్మికులను కూడా మారుస్తారన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన జీవోను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్టుగా కనీస వేతనం రూ. 21,000 ఇవ్వాలని, 2వ పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26,000 ఇచ్చేంతవరకు అమలు చేయాలని కోరారు. నూతనంగా తెచ్చిన జీవో నెంబరు 60 ,63, కేటగిరీలవారిగా జీతాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం రూ.25 లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు 30 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ విస్తీర్ణానికి తగ్గ కార్మికులను తీసుకోవాలని ఉన్న కార్మికులపై పనిభారం తగ్గించాలని, వాటర్ వర్కర్స్‌తో సహా అందరికీ ఎనిమిది గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గడ్డం కురుమయ్య, అధ్యక్షుడిగా మౌలాలి, ఉపాధ్యక్షులుగా పద్మ, శాంతమ్మ, జయమ్మ , ప్రధాన కార్యదర్శిగా గోపాల్ ,సహాయ కార్యదర్శి బాలు , వెంకటమ్మ, కురుమూర్తి , కోశాధికారిగా యాదగిరి, కమిటీ సభ్యులుగా బింగి పద్మ, గోపాలమ్మ ,శాంతయ్య, శ్రీనివాసులు, ఎం .మన్యం, కుమార్, శేఖర్ ,నాగమణి ,కొమ్ము లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లెఫ్ట్‌ఓవర్ పోస్టులను బర్తీచేయాలి

- టీఎస్ యూటీఎఫ్ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-వనపర్తి

లెఫ్ట్ ఓవర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ వనపర్తి జిల్లా ఆఫీస్ బేర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీల ప్రక్రియను పూర్తి చేయడం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇంకా మిగిలిపోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. అనేక పాఠశాలలో ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేసే వరకు విద్యా వలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని, పీఆర్సీని విడుదల చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు యం.డి.హమీద్, కార్యదర్శులు బి.వెంకటేష్, పి. శ్రీనివాస్ గౌడ్, హన్మంతు, తిమ్మప్ప లక్ష్మణ్ గౌడ్, రామన్‌గౌడ్, జి.మురళి ఎస్. వెంకటయ్య, ఏ వెంకటేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభవన్ బోనాల పండుగలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి

హైదరాబాద్ ప్రజాభవన్లో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకొనే బోనాల పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఇతర శాసనసభ్యులతో పాటు తాను పాల్గొన్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో పాటు మంత్రు లు, శాసనసభ్యులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యా నిలయం 1995-96 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో గడిపిన రోజులను నెమరేసుకున్నారు.28 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులంతా ఒకరినొకరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఉల్లాసంగా గడిపారు.



ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు..

- ఉపాధ్యాయుల కొరతతో నష్టపోతున్న విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- పిల్లల భవిష్యత్‌పై తల్లిదండ్రుల ఆందోళన

పాథమికోన్నత పాఠశాలను నాలుగు సంవత్సరాల క్రితం హైస్కూల్‌గా ఉన్నతీకరించిన అధికారులు అందుకు తగ్గట్లు ఉపాధ్యాయులను నియమించ లేదు.. దీంతో ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు పాఠాలు బోధిస్తుండడంతో విద్యార్థులుకు మెరుగైన విద్య అందడం లేదని.. ఇలాగే కొనసాగితే తమ పిల్లల భవిష్యత్ ఏంటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



పిన్నించర్ల మండల పరిషత్ హైస్కూల్

తెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో గల మండల పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలను నాలుగు సంవత్సరాల క్రితం హైస్కూల్‌గా ఉన్నతీకరించారు. అందుకు సరిపడ తరగతి గదులను ఏర్పాటు చేసిన అధికారులు ఉపాధ్యాయుల నియామకం మాత్రం చేపట్టలేదు. ప్రస్తుతం 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు 76 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తు న్నారు. ఐదు తరగతులకు ఒకే ఒక స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) ఉండడంతో మిగితా సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠాలు కొనసాగక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. గత విద్యాసంవత్సరం డిప్యూటేషన్‌పై ఇద్దరు ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో విద్యావలంటీర్లతో చదువులు కొనసాగించారు. ఈ విద్యాసంవత్సరం వలంటీర్లను నియమించక పోవడం, డిప్యూటేషనపై ఉన్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో ఉన్న మ్యాథ్స్ ఉపాధ్యాయుడే పాఠాలు బోధిస్తున్నాడు. 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు మిగితా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యాసంవత్సరం మొత్తం ఇలాగే కొనసాగితే తమ పిల్లల భవిష్యత్ ఏంటని తల్లి దండ్రులు అధికారులు, పాలకులను ప్రశ్నిస్తున్నారు.

ఉన్నత పాఠశాల తరగతుల నిర్వాహణపై ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా ఆరు నుంచి పదో తరగతికి కేవలం ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉపాధ్యాయుల కొరతపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. డిప్యూ టేషనుపై ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నష్టం కల్గకుండా చూడాలని పైఅధికారులను కోరామన్నారు.

విద్యార్థులకు న్యాయం చేస్తాం



ప్రభుత్వం 2015 నుంచి రేషన్లైజేషన్ చేపట్టకపో వడం వల్ల నూతనంగా ఏర్పడిన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ చేపట్టలేదు. పిన్నించర్ల ఎంపీహెచ్‌ఎస్‌లో ఇప్పట్టి వరకు గ్రామస్తుల సహకారంతో వాలంటీర్ల ఏర్పాటు చేయడంతో పాటు, కొంతమంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై కొనసాగించాం. ప్రస్తుతం గ్రామస్తుల సహకారంతో వాలంటీర్ల నియామకం చేపడుతున్నాం. అలాగే డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు కృషి చేస్తాం.

-భాస్కర్ సింగ్ , మండల విద్యాధికారి

ఉపాధ్యాయులను నియమించాలి




గ్రామంలో అన్ని వసతులతో గదుల నిర్మించి, ప్రాథమికోన్నత పాఠశాల నుండి తరగతులను పెంచుకుంటూగత నాలుగు సంవత్సరాలుగా క్రితం నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఉపాధ్యాయులు నియమించడంలేదు. దీంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందడం లేదరు. కావున ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు సరిపడ పాధ్యాయులను నియమించాలి

- రాబర్ట్, మాసన్న ,బాబు

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లీ
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం : జిల్లా కార్యదర్శి జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ- పాన్‌గల్

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పాన్‌గల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన జిల్లా కార్యదర్శి జబ్బార్, మండల కార్యదర్శి బాల్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పానగల్ మండల కేంద్రంలో పాటు తెల్లరాళ్లపల్లిలో నిర్వహించిన పార్టీ విస్తృస్థాయి సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను ప్రోత్స హించడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మత తత్వాలను రెచ్చగొట్టి దళిత, గిరిజనులు, సామాన్య ప్రజలపై దాడులు నిర్వహించడం తప్ప ప్రజలకు రక్షణ లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాకా కార్మిక హక్కులను కాలరాయడం, రైతులు, కూలీలు, నిరుద్యోగులకు వ్యతిరేకంగా పనిచేయడం తప్పా ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని విమర్శిం చిందన్నారు. బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జాన్‌వెస్లీ

సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలైప ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, రైతులకు ఇన్సూరెన్స్, రైతుబంధు , కౌలుదారు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కా రానికి దశలవారీగా పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ మాట్లాడుతూ పాన్‌గల్ మండలంలో 28 గ్రామ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వాలని, పరిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య, మౌలిక వసతులు, విద్య, వైద్యం లాంటి సమస్యను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్య, ఇండ్లు, ఇళ్ల స్థలాలు సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి దశలవారం పోరాటం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు జమ్ములయ్య, సూర్య వంశం రాము, భీమయ్య ఎం.వెంకటయ్య, కే.వెంకటయ్య, నిరంజన్ , భాస్కర్, శేఖర్‌యాదవ్, బాబు నాయక్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక మొహారం



పీర్ల చావడీలో కొలువుదీరిన పీర్లు

మతసామరస్యానికి ప్రతీకైన మొహరం వేడుకలను మతాలకతీతంగా మండల ప్రజలు ఉత్సాహంగా జరుపుకొంటున్నారు. ముస్లీంలు ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసాన్ని మొహరంగా పేర్కొంటారు. క్రీ.శ .680లో ముయవియ సైన్యంతో జరిగిన కర్బలా యుద్ధంలో హుస్సేన్ అతని బంధువులు, అతని పరివారం అందరూ చంపబడ్డారని కథనం. వారి త్యాగానికి గుర్తుగా ముస్లింలు మొహరం వేడుకలను నిర్వహిస్తారని చారిత్రక పరిశోదకుల విశ్లేషణ.. ఈ పవిత్ర పండుగను రెండు తెలుగు రాష్ట్రాల్లో పది రోజులు జరుపుకుంటారు, ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహమ్మద్ ప్రవక్త బోధనలు వివరిస్తారు. ముందుగా పీర్ల చావడీల్లో పీర్లను ప్రతిష్ఠించి, అగ్ని గుండాలను ఏర్పాటు చేసి వేడుకలను ప్రారంభిస్తారు. ప్రతి రోజూ రాత్రి పీర్లను ఊరేగిస్తారు. అగ్నిగుండం చుట్టూ అలవ్ ఆడటం, హజరత్, ఇమామ్, హుస్సేన్‌లను స్మరించుకుంటూ ఊరేగి స్తారు. కొన్ని ప్రాంతాల్లో కొన్ని ముస్లిం తెగల వారు తమ రక్తంతో శోకతప్త హృద యంతో మహమ్మద్ ప్రవక్త మనుమడు విరోచిత ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ పీర్లను ఊరేగిస్తారు.

పీరు అనేది షియా తెగల వారి తత్వం గురువు లేదా ఆధ్యాత్మిక గురువుగా పేర్కొంటారు. కొంతమంది దానిని' పరోనా, అని 'జెండా ,అని పేరు మార్చడం వల్ల జెండాకు ఇత్తడి పళ్లాలతో పీర్లుగా ఏర్పాటు చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో హిందూ, ముస్లింలు సమైక్యంగా నిర్వహిస్తారు.

కొన్ని గ్రామాల్లో కేవలం ఒకటి, రెండు మాత్రమే ముస్లిం కుటుంబాలు ఉంటాయి, అందరూ హిందువులే పీర్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కుంటారు. పీర్లకు నైవేద్యంగా గోధుమ పిండి, బెల్లం, నెయ్యితో తయారుచేసిన (మాలీజా) నైవేద్యంగా పీర్లకు సమర్పించి మొక్కలు చెల్లించు కుంటారు. మరికొందరు కొబ్బెర ,బెల్లం పుట్నాలు ,సోంపు బెల్లం పానకం చేసి పంపిణీ చేస్తారు.



అలావ్ ఆడుతున్న యువకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో 30శాతం సీట్లు ఇస్తాం

- యువత ఒక లక్ష్యంతో పనిచేయాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి: యువత, విద్యార్థి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 30శాతం సీట్లు కేటాయించి వారిని బావితరం నాయకులుగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో పట్టణ, మండల బీఆర్ఎస్ యువత, విద్యార్థి సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడ్డవారికి సముచిత స్థానం ఉంటుందని, నిరాశ నిస్పృహలు వీడి సమాజ సేవకు అంకితం కావాలని సూచించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోవు తరాలకు చరిత్రలో నిలిచిపోయే శాశ్వత అభివృ ద్ధి పనులు చేశారని, కానీ కాంగ్రెస్ అమలు కానీ హామీలు దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. స్వార్థపరులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ వీడుతున్నారని వారికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ సమయంలో పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. సీఎంను ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరితే సంక్షేమ పథకాలలో కోతతో తిరోగమన పరిపాలన కొనసాగిస్తున్నాడన్నారు. బూతులు ఎవరు మాట్లాడినా బూతులతోనే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. యువతకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు భృతి, విద్యార్థులకు పది పాసయితే రూ.10వేలు, డిగ్రీ చదువుకు 25వేలు విద్యార్థి భరోసా క్రింద రూ.5లక్షల హామీ ఏమైందని ప్రశ్నించాలని, పభుత్వ వైఫల్యాలు ఎప్పటికపుడు సోషల్ మీడియాలో ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం రైతు బంధు ఇవ్వలేకనే అభిప్రాయ సేకరణతో రైతులను నట్టేట ముంచాలని చూస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే గ్రామాలలో తిరిగే ఎమ్మెల్యేలను తులం బంగారం, మహిళకు రూ.2,500, కేసీఆర్ కిట్టు, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు ఏమైనవని నిలదీస్తూన్నారని అన్నారు. ప్రభుత్వానికి ఒకే ఒక సంవత్సరం గడువు ఇచ్చి హామీల అమలు కోసం నిర్మాణాత్మక ఉద్యమాలు చేస్తామని అన్నారు. 14ఏండ్లు ఉద్యమం చేసి శూన్యంలో సునామీ సృష్టించిన కెసిఆర్ ఎందరో యువకులను నాయకులుగా తయారు చేశారని ఇకపై పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను నాయకులగా తయారు చేస్తామని హామీఇచ్చారు. ప్రతి మండలములో యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాలు నిరహించి మెరికలాంటి నాయకులను తయారు చేస్తామని అన్నారు. మాతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మమ్మల్ని ప్రోత్సహించిన నిరంజన్ రెడ్డి నాయకత్వములో పని చేసి గులాబి జండా ఎగరేస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు సూర్యవంశం గిరి, చిట్యాల రాము, విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, జోహెబ్, సంపత్ కుమార్ రెడ్డి, కురుమూర్తి, కార్తీక్, హుస్సేన్, అఖిలేందర్, మంద రాము, యుగంధర్ రెడ్డి, అనపటి రాము, బెంగాలీ రఘు, పుష్పక్, సురేష్, వడ్డేమాన్ రవి, నందిమల్ల సుబ్బు, సునీల్ వాల్మీకి, యాదగిరి, శివ, నందిమల్లరాము, మల్లేష్, అచ్యుతాపురం యాదగిరి, అశోక్ పెద్దగూడెం, గోవిందు, మోహన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, పి. రమేష్ గౌడ్ , మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సిరిగిరి మన్యం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో సీఎన్‌ఆర్ విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ- కందనూలు



నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తిలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న 12, రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ సబ్ జూనియర్స్ బాలికల టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు నిజామాబాద్ జిల్లా జట్టుతో తలపడి విజయం సాధించింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టులో పాల్గొన్న సీఎంఆర్ పాఠశాల విద్యార్థిని జీ వైష్ణవి ఉత్తమ ప్రతిభ కనబర్చి జట్టు విజయం కోసం కృషి చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ జి.భాస్కరరావు, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి , యాజమాన్యం ఫసీయోద్దీన్, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, పీఈటీలు నరేష్, ఆనంద్, సత్యనారాయణ విద్యార్థిని వైష్ణవిని ప్రత్యేకంగా అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | జూలై 15, 2024 | www.navatelangana.com



భూములను లాక్కున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- డి.ఈశ్వర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు
- భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భూములను లాక్కున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండలం ఎల్లూరు చెంచు గూడెంలో ఆదివాసి చెంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్ఐ ప్రాజెక్టులో ఏడెకరాల భూమి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులలో డేగల బండ పెంట దగ్గర 10 ఎకరాల భూమిని ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కొని పరిహారం అడుగుతే మీపై కేసులు పెట్టి బొక్కలో వేస్తామని బెదిరించి అన్యాయంగా భూమిని లాక్కున్నారన్నారు. మంగళితువ పెంట, కేఎల్ఐ జీరో పాయింట్ దగ్గర గతంలో పట్టాలిస్తే అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇతర కులాల నాయకులు ఆక్రమించుకున్నారు. కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులలో భూములను లాక్కున్న అధికారులపై చర్య తీసుకొని, భూములకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఐటీడీఏ అధికారులు స్పందించి ఇతర కులాలు లాక్కున్న భూములను సందర్శించి ఆదివాసి చెంచులకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. చెంచుగూడెంలో మంచినీళ్లు లేవు, గూడెంలో గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్లను శుభ్రం చేయరు. ఐటీడీఏ వారు మంచినీళ్ల ట్యాంకు, జీపీఎస్ స్కూల్ నిర్మాణం చేసి గాలికి వదిలేశారు. ఆదివాసి చెంచుల సమస్యల పరిష్కారంకై సోమవారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఆదివాసి చెంచులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా నాయకులు సలీం, వీటీడీఏ అధ్యక్షులు నిమ్మల శివ, లింగస్వామి, కళావతి, మౌనిక, కృష్ణయ్య, ఈరమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

- మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్



నవతెలంగాణ-తాడూర్

నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ అన్నారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఎరువులు, విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలరు నుంచి తప్పనిసరిగా రసీదు పొందాలని రైతులకు సూచించారు. విత్తనాలు మొలక రాకుంటే రసీదు ఉంటే వారిపై చర్య పోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఉద్దెరగా వస్తాయని ఉత్సాహంతో బిల్లులు లేకుండా నాణ్యత చూడకుండా కొనుగోలు చేయరాదన్నారు. అదేవిధంగా మొక్కజొన్న, పత్తి విత్తనాలు నాటిన రైతులు పురుగుల మందు అవసరం ఉంటేనే వాడాలని, సంబంధిత వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకొని వాడాలన్నారు. అదేవిధంగా పత్తి మొలక నీటి నిల్వ ఎక్కువగా ఉన్న చోట మొక్క చనిపోతుందని, ఆ మొక్కను కాపాడుకోవడానికి 10 గ్రాముల సీఓసీని పత్తి మొలక చుట్టుపక్కల పాదులు తీసి పోయాలన్నారు. వాడిపోయిన మొక్కతో పాటు చుట్టుపక్కల మొక్కల కూడా పాదులు తీసి పోసినచో నివారించవచ్చున్నారు. దీనితో ఆరోగ్యంగా వేపుగా పెరిగి దిగుబడి పెరుగుతుందని రైతులకు సూచించారు.

మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

- మండలంలో ప్రారంభమైన మొహరం సంబరాలు



నవతెలంగాణ - తెలకపల్లి

హిందూ, ముస్లింల సఖ్యతకు, మతసామరస్యానికి చిహ్నంగా ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే మొహర్రం సంబరాలు తెలకపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని తెలకపల్లి, గౌరారం, రాకొండ, లక్నరం, ఆలేరు, చిన్న ముద్దునూరు, అనంతసాగర్, బండపల్లి, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి తదితర గ్రామాలలో అత్యంత వైభవంగా పండుగను నిర్వహిస్తారు. ఎక్కడెక్కడో వలసలు పోయిన వారు కూడా ఈ పండుగకు వచ్చి భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారు. పీర్లలకు మొక్కుబడులు ఉన్నవారు దట్టీలు, వెండి ఆభరణాలు కానుకలుగా చెల్లిస్తారు పొట్టేళ్లతో కందూరు నిర్వహిస్తారు. వివిధ వేషధారణతో ప్రజలను అలరిస్తారు. దాదాపు పది రోజుల పాటు డప్పుల శబ్దంతో 'దూల దూల కాశీమా దుమ్ములేపురా కాసిమా అంటూ' పాటలు పాడుతూ పీర్ల ముందు అలాయ్ ఆడతారు. మహిళలు పీర్ల పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతారు. బెల్లం పానకం తయారు చేసి ప్రజలకు పంచి పెడతారు. జొన్న రొట్టెలు, బెల్లం కలిపి మాలీజా తయారుచేసి పీర్లకు మట్టికీలు తీసి భక్తిని చాటుకుంటారు. ప్రతి సంవత్సరం ప్రజాకవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తెలకపల్లి మండలంలోని తన సొంత గ్రామమైన గౌరారంకి వచ్చి పీర్లకు మొక్కులు చెల్లిస్తారు. మొత్తంమీద తెలకపల్లి మండలంలో అంగరంగ వైభవంగా హిందూ, ముస్లింలు నిర్వహించుకునే ఏకైక పండుగ పీర్ల పండుగ కావడం గమనార్హం.

ప్రజలకు సేవ చేయడమే ప్రథమ లక్ష్యం..

- మల్లు రవి జన్మదిన వేడుకల్లో సంతోష్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

తన తండ్రి వంగ అంజన్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో.. ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించి ప్రజాసేవే ప్రథమ లక్ష్యంగా భావించి ఊరుకొండలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆవరణలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మల్లు రవి జన్మదిన సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రాంగణంలో నీటి సదుపాయం కోసం అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల కోరిక మేరకు సంతోష్ రెడ్డి సొంత నిధులతో బోర్ డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తన తండ్రి ఆశయం నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజాసేవ చేస్తున్నానని.. ప్రజల సంక్షేమం కోసం తన సొంతంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయం తప్పకుం డా చేస్తానన్నారు. నీరు పుష్కలంగా రావడంతో ఆ కాలనీవాసులు, యువజన సంఘం సభ్యులు, యువకులు ఆనందోత్సవాలతో కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ప్రాంగణంలో తన సొంత నిధులతో మల్లు రవి జన్మదినం సందర్భంగా బోరు వేయడంతో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వంగ సంతోష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కంఠం ప్రభు తేజ, మాజీ ఉప సర్పంచ్ కంఠం యాదయ్య, సిరాజ్, బండి భాస్కర్, కంఠం నరసింహ, బండి నరేందర్, అభివర్మ, కంఠం తిరుప తయ్య, బండి శేఖర్, కంఠం ఆనంద్, బండి బ్రహ్మం, పోలే లక్ష్మయ్య, నరేష్, కంఠం వెంకటేష్, పాల్గొన్నారు.



వర్షాకాలం రీత్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై రామన్ గౌడ్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

వర్షాకాలం రీత్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామన్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. నూతనంగా ఏర్పడినటువంటి చట్టాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలకు పాల్పడిన వారికి జరిమాన విధించబడుతుందని వారు వాహనదారులకు సూచించారు. అంతేకాకుండా వర్షాకాలం రీత్యా గ్రామాల్లోని ప్రజలు పాత ఇళ్లల్లో మట్టి మిద్దెలో ఉండకూడదని, అటువంటి ప్రదేశాలకు దూరంగా తాత్కాలికమైనటువంటి పరిష్కారాన్ని చూసుకోవాలన్నారు. గతంలో మట్టి మిద్దెల కూలి ఎన్నో కుటుంబాలు నష్టపోయాయని, అటువంటి పరిస్థితి ఎట్టి పరిస్థితుల నెలకొనకూడదని, వర్షాకాలం రీత్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు.

కలెక్టర్ గారు..


మన ఏజెన్సీలో కంటైనర్ ఆస్పత్రి అవసరం

- అత్యవసర సమయంలో చెంచులకు అందని వైద్యం
- సీజన్ వ్యాధుల పట్ల ఏజెన్సీ వాసుల అవస్థలు

నవతెలంగాణ-అచ్చంపేట

ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీ పల్లెల్లో అత్యవసర సమయంలో వైద్య అందక అవస్థలు పడుతున్నారు. స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లడానికి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలకు, బాలింతలకు, ప్రమాద సమయంలో వైద్య అందడం లేదు. 10, 15 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి





ఉంటుంది. వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల మరెన్నో అవస్థలు పడుతుంటారు. దీన్ని గమనించిన ములుగు జిల్లా కలెక్టర్ దినాకర్ ప్రత్యేక శ్రద్ధతో కంటైనర్‌లో ఆస్పత్రి తయారు చేసి పోచపూర్‌లో ప్రతిష్టించారు. శనివారం మంత్రి సీతక్కతో ప్రారంభించారు. కంటైనర్ ఆస్పత్రి నల్లమల్ల అటవీ ప్రాంతంలోని చెంచులకు చాలా ఉపయోగపడుతుంది. ఇదే తరహాలో నల్లమల్ల చెంచులకు ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఏరియా లోతట్టు అటవీ ప్రాంతంలో రోడ్డు మార్గం లేని చోట్ల చెంచుల నివాసం ఉంటున్నారు. వైద్యం అందక మృత్యువాత పడుతున్నారు. విష సర్పాలు కాటుకు గురైన, గర్భిణీలకు పురటి నొప్పులు వచ్చిన, కడుపు నొప్పి వచ్చిన ఆపదలో వైద్యం అందక వారి అరణ్యరోదన ఎవరికి కనిపించదూ.. వినిపించదు. సీజన్ వ్యాధుల్లో విష జ్వరాల బారిన పడిన ప్రాణాలు అరచేతులు పెట్టుకొని బతకాల్సిందేనని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెంచుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ నిర్వీర్యమైపోయింది. మన్ననూరు (ఐటీడీఏ) ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పరిధిలో 150 పైగా చెంచు పెంటలు ఉన్నాయి. 14వేల చెంచు జనాభా ఉన్నట్లు అధికారుల రికార్డుల్లో నమోదయ్యాయి. అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పుల్లాయపల్లి, అగర్ల పెంట, సంగిడి గుండాల, మేడి మొలకల, ఈర్లపెంట, బౌరాపూర్, రాంపూర్, చెంచు గుడాలు ఉన్నాయి. రవాణా సౌకర్యం ఉండదు రోడ్ మార్గముండదు. వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణతో జీవనం సాగిస్తారు. కేవలం కాలినడక మాత్రమే సాధ్యమయ్యే బాట ఉంటుంది. అప్పాపూర్ కేంద్రానికి రావడానికి 3 నుంచి 5 కిలోమీటర్ల దూరం ఉంటుంది. వైద్యం కోసం అప్పాపూర్ చెంచుపెంట నుంచి శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారికి 10 కిలో మీటర్లు రావాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ఉన్నప్పటికీ రవాణా సౌకర్యం లేదు. ఇక్కడి నుంచి మరో 5 కిలో మీటర్లు ప్రయాణం చేసి వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇలా ఎన్నో అవస్థలు మధ్యన వైద్యం అందక చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అప్పాపూర్‌లో వైద్య కేంద్రం తొలగించడం వల్ల చెంచులు వైద్యం కోసం మరెన్నో అవస్థలు పడుతున్నారు. అమ్రాబాద్, పదర, మద్దిమడుగు, ప్రాంతాలలో మరిన్ని చెంచు పెంటలున్నాయి. వర్షాకాలంలో సీజన్ వ్యాధులతో చెంచులు అవసరపడుతుంటారు. జిల్లా కలెక్టర్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్పందించి కంటైనర్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తే చెంచులకు వైద్యం అందుతుంది.



ఆపద సమయంలో వైద్యం అందడం లేదు..



ఆపద సమయంలో చెంచులకు వైద్యం అందడం లేదు. అప్పాపూర్ లో వైద్య కేంద్ర ఏర్పాటు చేయాలి. చెంచుల వైద్యం పట్ల ఐటిడి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పర్యాటకం పేరుతో పర్యటిస్తున్నారు కానీ చెంచులకు వైద్య సేవలు గురించి చర్చించడం లేదన్నారు.
– గురువయ్య, మాజీ సర్పంచ్ అప్పాపూర్.

అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- రైతు భరోసా, రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు సకాలంలో రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం ద్వారా నష్టపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు భరోసా పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఎకరాకు రూ.15వేల తక్షణమే మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ మొదలవడంతో రైతులు పంటలకు పెట్టుబడి లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేకపోవడం వల్ల అనేక మంది పేదలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం అవలంభించిన విధానాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అవలంభిస్తుందని వారు విమర్శించారు. కాబట్టి తక్షణమే రేషన్ కార్డులు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులందరికీ కొత్త పెన్షన్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి నరసింహ, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొలపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల కమిటీ సభ్యులు బాలపీర్, కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, మండల నాయకులు అశోక్, సురేందర్, సత్యం, శంకర్నాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



జానపద కళాకారుల జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కందనూలు/బిజినపల్లి/పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం 20 మండలాల నుంచి 50 మంది ముఖ్యమైన కళాకారుల సమక్షంలో పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ఈ కంప్యూటర్ యుగంలో అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీయాలనే ఉద్దేశంతో, కళలను కాపాడుకునే స్థాయిలో ప్రతి కళాకారుడు కృషి చేయాలని కోరాడు. జిల్లా అధ్యక్షుడుగా పీకే.గౌడ్, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, గౌరవ అధ్యక్షుడు రామచందర్, కోశాధికారి రాము, స్వేరో వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రాములు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, కె.శ్రావణ్ కుమార్, జగన్, సంయుక్త కార్యదర్శులుగా తుపాకుల వెంకటేష్, పరుశురాము, శ్రీను, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులు చిత్తరంజన్, హుస్సేనన్న, రసింహ, శైలజ, ప్రచార కార్యదర్శులు డప్పు శ్రీకాంత్, రాము, పర్వతాలు, జయమ్మ, కార్యనిర్వహణ కార్యదర్శులు సౌభాగ్య, సుల్తాన్వల్లమ్మ, యాదమ్మ రామస్వామి, పూజ, లక్ష్మి, శంకర్, సైదులు, శివాని, యాదగిరి, హేమలక్ష్మీ, హుస్సేన్, నెలికంటి వీరేష్‌ను ఎన్నుకున్నారు. సలహాదారులుగా మురళీధర్ రావు, పద్మాలయాచార్య, జీకే.వెంకటేష్, పోలోజు సత్యం, విజయ గౌడ్, మల్లేష్ సలహాదారులను నియమించారు.

నేటి నుంచి అమ్మ మాట-అంగన్వాడీ బాట



నవతెలంగాణ-అచ్చంపేట

అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య అమలు చేయడానికి శ్రీకారం ప్రభుత్వం చుట్టిందని, అందరూ భాగస్వామ్యం కావాలని సీడీపీఓ దమయంతి తెలిపారు. ఆదివారం అంగన్వాడీలకు అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చడం, గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పౌష్టిక ఆహారం, గుడ్లు, పాలు, పంపిణీ చేస్తారన్నారు. జిల్లాలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, బల్మూర్ 5 ఐసీడీఎస్ ప్రాజెక్టులు (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్) ఉన్నాయని, 1,131 మెయిన్, మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. సోమవారం నుంచి 20వ తేదీ వరకు అమ్మ మాట-అంగన్వాడీ బాట నిర్వహించనున్నారు. 15, 16 తేదీలలో గ్రామాలలో ప్రాజెక్టు సీడీపీఓలు, అసిస్టెంట్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛత సంస్థలు, మాజీ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని, ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. 18న పల్లెల్లో ఇంటింటికి తిరగాలి. రెండేండ్లు వయసున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. బోధన పద్ధతులు, చిన్నారులకు అందించే పౌష్టికాహారంపైన వివరిస్తారు. ఐదేండ్లు ఉన్నవారికి అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. 19న అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయడం, పరిసరాలు పరిశుభ్రతగా ఉంచడం, తాగునీరు సౌకర్యం, మరుగుదొడ్డి శుభ్రత కార్యక్రమాలు చేస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో మొక్కలు నాటడం. 20న సామూహిక అక్షరాభ్యాసం చేస్తారు. బోధన, ఆట వస్తువుల ప్రదర్శన ఉంటుంది. పిల్లల ఎదుగుదల అభివృద్ధి రోజుగా పరిగణిస్తారు. చిన్నారుల తల్లిదండ్రులను, అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలను ఆహ్వానించి అవగాహన కల్పిస్తారు. తల్లిదండ్రులను సత్కరిస్తారు.

తీర్నాంపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు వెంటనే ఏర్పాటు చేయాలి

- ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని తీర్నాంపల్లి గ్రామపంచాయతీలో చెంచు వాసులు గత మూడు రోజులుగా విష జ్వరాలు బారిన పడి అల్లాడుతున్న వైద్య సిబ్బంది కూడా తీర్నాంపల్లి గ్రామాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం నాయక్ వెంటనే తీర్నాంపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం వారు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చెంచులు విష జ్వరాలైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలతో బాధపడుతున్నారని, వెంటనే వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామానికి సరిగా రావడంలేదని గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవడంలేదని అందువల్ల గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి చెంచులు విష జ్వరాల బారిన పడడం జరుగుతుందని, అలాగే వైద్యులు కూడా గ్రామానికి సరిగా రాకపోవడంతో చెంచులు ఎవరికి ఏమి చెప్పాలో తెలియక మంచాన పడి విష జ్వరాలతో బాధలను, నరకాన్ని అనుభవిస్తున్నారని వారు ఆవేదనలు వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగా లేనందున ఎప్పుడూ విషాద సర్పాలకు గురి అవుతామని భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. సర్పంచుల పదవీకాలం అయిపోవడం, స్పెషల్ ఆఫీసర్ల నియామకం జరగడం వల్ల గ్రామపంచాయతీలో సమస్యలు పట్టించుకోవడంలేదని స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ లోపం కూడా దీనికి కారణమని వారు కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. విష జ్వరాలతో గ్రామంలోని వీరస్వామి మూడు రోజుల నుంచి బాధపడుతున్నాడని అదేవిధంగా కుడుముల శంకరయ్య, నిమ్మల నందిని, నిమ్మల అక్షయలు బాధపడుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది వెంటనే స్పందించి తీర్నాంపల్లి గ్రామంలోని చెంచుల వైద్యం కోసం మెడికల్ క్యాంప్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. డీఎంహెచ్ఓ సుధాకర్ కూడా చెంచుల పరిస్థితిని వివరించినట్లు వారు తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రటరీ, వైద్య అధికారులు స్పందించని ఎడల కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వీరి వెంట వీరస్వామి, బయన్న, నిమ్మల శ్రీకాంత్, నిమ్మల శివయ్య, వెంకటేష్, చంద్రశేఖర్, బల్మూరి సలేశ్వరం ఉన్నారు.



పంచలోహ విగ్రహం చోరీ వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ - తెలకపల్లి


పంచలోహ విగ్రహం చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాలు ప్రకారం ఈనెల 12న రాత్రి మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలోని రామాలయంలో పార్వతి దేవి పంచలోహ విగ్రహం చోరీకి గురైనట్లు దేవాలయ కార్యదర్శి వేమిరెడ్డి, సుందర్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వెంటనే ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శనివారం రాత్రి తెలకపల్లికి చెందిన మాయ ని శ్రీను కల్లు దుకాణం దగ్గర అనుమానస్పదంగా తిరుగుతుండడంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని తానే చిన్న ముద్దునూరు గ్రామంలోని రామాలయం దేవాలయంలోకి ప్రవేశించి దేవాలయంలోని బీరువాలో ఉన్న పార్వతీదేవి పంచలోహ విగ్రహాన్ని దొంగి లించి తీసుకుని వచ్చి తన ఇంట్లో దాచి పెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్ఐ ఆదివారం తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని తస్కరించిన విగ్రహాన్ని కైవసం చేసుకుని నిందితుడు మాయని శ్రీనును కోర్టు ముందు హాజరు పరచగా న్యాయ మూర్తి ఆదేశంపై రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు.





'దళిత అస్తిత్వం.. చరిత్ర పునర్మూల్యాంకనంతో సాధ్యం'



నవతెలంగాణ-బిజినేపల్లి

చరిత్రనీ, సంస్కృతినీ సాహిత్యాన్నీ – పునర్మూల్యాంకనం చేయడం ద్వారానే పూడ్చుకోవాల్సిన ఖాళీల పూరింపు జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. దళిత చరిత్ర, దాని పునర్మూల్యాంకనకు నూతన ప్రతిపాదనలు, సూత్రాలు చేయాలన్నారు. సిలబస్‌లో కూడా దళిత రచనలు, రచయితలను పెట్టాలని చెప్పారు. ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో గుడిపల్లి నిరంజన్ అధ్యక్షతన జరుగుతున్న 'దళిత 'చరిత్ర – సంస్కృతి – సాహిత్యం – పునర్మూల్యాంకనం – ఖాళీల పూరింపు' రౌండ్ టేబుల్ సమావేశాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు పూర్వశాఖాధ్య క్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రారంభించి, కీలకోపన్యాసం చేశారు.

డా.సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన దళితోద్యమ వేగుచుక్క 'భాగ్యరెడ్డి వర్మ', 'ఇమానం' విస్మృత దళిత చైతన్యం గ్రంథాలను ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య లింబాద్రి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కాశీం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆచార్య చింతకింది కాశీం, ఆచార్య పులికొండ సుబ్బాచారి, కొమ్ము రజిత, స్త్రైబాబ, సామిడి జగన్ రెడ్డి, మామిడి నారాయణ, డప్పోల్ల రమేష్, డా.గాదె వెంకటేష్, డా.అశోక్ మోరే తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల -నారాయణపేట
సోమవారం | జూలై 15. 2024 | www.navatelangana.com

గద్వాల ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ధరూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు డిఆర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎస్.సంజీవ్ స్మాట్ , ఏసన్న, రమేష్, రాజు, పరుశ, మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి బేడు బుడగ జంగం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు ధరూర్ మండల, మండల పరిధిలోని వివిధ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, నాయ కులు విజయ్ , సుదర్శన్ రెడ్డి, డి.ఆర్ విజయ్, సాయి శ్యామ్ రెడ్డి, రిజ్వాన్, గంట రమేష్, రెహమాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

• ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్



నవతెలంగాణ-నారాయణపేట

మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ మాట్లాడుతూ మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంది. కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెనని తెలిపారు. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదని సూచించారు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ లో మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవేందర్, సంతోష్, హోంగార్డ్ గోవింద్ రెడ్డి, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

నేడు ఇమామ్ కాశిం పీర్ల ఉత్సవాలు

నవ తెలంగాణ - ఊట్కూర్



మొహరం పండుగ సందర్భంగా మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో ఇమామే కసిమ్ పీర్లు సోమవారం తెల్లవారుజామున పీర్ల మజీద్ నుండి సవారి ఊరేగిస్తున్నట్లు పీర్లల మజీద్ నిర్వాహకులు దయ్యల్ కసిమ్ దయ్యాల మొహమ్మద్ హుస్సేన్ ఆదివారం తెలిపారు. ఆదివారం సాయంత్రం నుండి పీర్ల ఉత్సవాలు ప్రారంభమై సోమవారం తెల్లవారు జామున పీర్లను లేపి మధ్యాహ్నం వరకు ఉత్సవాలు కొనసాగు తాయ న్నారు. కులమతలకు కచ్చితంగా ఈ ఉత్సవాలని గుర్తుచేశారు. చిన్న పొర్ల గ్రామానికి ఎడవెల్లి గ్రామం నుండి ఇమామి ఖాసిం పీర్లు వస్తాయన్నారు.సోమవారం ఎడవల్లి గ్రామ పీర్లు చిన్న పొర్ల గ్రామ పీర్లు చివరి సమయంలో కాలుస్తున్న దృశ్యాన్ని భక్తులు చూడడానికి వందలాది మంది తరలి వస్తారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు.

సీఎం సహాయ నిధి చెక్కుందజేత



నవతెలంగాణ - గట్టు

గట్టు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామానికి చెందిన లబ్దిదారులు గట్టు మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన పుష్పలత కి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సీఎం సహాయనిధి క్రింద ఏడు రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కంప్యూటర్ సెంటర్ ప్రారంభం

నవ తెలంగాణ- ఊట్కూర్

తాజ్ దక్కన్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చర్ సొసైటీ మహబూబ్ నగర్ ద్వారా మండల కేంద్రమైన ఊట్కూర్ లో కంప్యూటర్ సెంటర్ ను తాజ్ దక్కన్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చర్ ఆఫ్ సొసైటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ సలీం సహాబ్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులు ప్రతి ఒక్కరు కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాల్సిన అవసరం చాలా ఉందన్నారు. విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే ఎక్కడైనా ఉద్యోగం చేసుకోవచ్చున్నారు. కంప్యూటర్ సెంటర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజీ హుస్సేన్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం తక్కి హుస్సేన్ అబ్దుల్ రెహమాన్ .ఖాజా మైనుద్దీన్. మహమ్మద్ ఖుర్షీద్ సాబ్ జమీర్ అలీ మొహమ్మద్, ఇబ్రహీం డాక్టర్ రహీం పాషా హస్మతుల్లా తోపాటు తదితరులు పాల్గొన్నారు



దంచికొట్టిన వర్షం



నవ తెలంగాణ- నర్వ

నారాయణపేట జిల్లాలోని మక్తల్,ఊట్కూర్, నర్వ, మాగనూర్,కృష్ణ మండలాల్లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల పాటు భారీ వర్షం కురిసింది.ఉదయం నుంచి ఉక్కపోత తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలకు ఊరట కలిగించింది.మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.నల్లని మబ్బులు ఆకాశాన్ని కమ్ముకున్నాయి. వాతావరణం చల్లబడి ఒక్కసారిగా వర్షం కురవడంతో పొలం పనులకు అంతరాయం ఏర్పడింది.పొలం పనుల్లో ఉన్న రైతులు ఇబ్బందులు పడుతూ పనులను వదిలి ఇళ్లకు చేరుకున్నారు.నర్వమండలంలోని రాయికోడ్, రాజుపల్లి, పాతర్చేడ్,ఉండేకోడ్ గ్రామాల్లో వర్షం దంచి కొట్టింది.వంపులు,వాగులు పారడంతో చెరువుల్లోనూ పొలాల్లోనూ నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధికి నోచుకోని మరికల్ బస్టాండ్

• శంకుస్థాపనకు పరిమితమైన శిథిలాఫలకం
• కోటి 75 లక్షలు నిధులు మంజూరైన 18 నెలలు గడిచిన పనులు ప్రారంభం కాలేదులి
• బస్టాండ్ ఆవరణలో దొంగతనాలు జరుగుతున్న పోలీస్ బందోబస్తు కరువు



నవతెలంగాణ మరికల్

మరికల్ బస్టాండ్ మీదుగా హైదరాబాద్, మహబూబ్నగర్, నారాయణపేట, ఆత్మకూర్, రాయచూర్, మంత్రాలయం, గోవా, హుబ్లీ, లింగ్ స్కోర్, బెలగాం, యాదగిరి ,ప్రధాన పట్టణాలకు వెళ్లాలంటే మరికల్ మీదుగానే రాకపోకలు కొనసాగిస్తుంటారు. కానీ ఇంత రద్దీగా ఉండే బస్టాండు మాత్రం అభివృద్ధి నోచుకోవడం లేదు. బస్టాండ్ సరైన సదుపాయాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడు తున్నారు. బస్టాండ్ ఆవరణలో దొంగతనాలు జరుగుతున్న అధికారులు మాత్రం పోలీస్ బందోబస్తు చేయట్లేదని ప్రజలు వాపోతున్నారు. దొంగతనాలను బస్టాండ్ ఆవర ణలో అధికారులు చొరవ తీసుకోవాలని ప్రయాణికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్టాండు అభివృద్ధి విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు చెరువచూపకపోవడం గమన హరము. బస్టాండ్ అంతర్భాగం గుంతల మయంగా మారింది. బస్టాండ్ అభివృద్ధి రోజురోజుకు దిగజారుతుందని ఆర్టీసీ అధికారులకు మాత్రము ఆదాయం పై ఉన్న ఆసక్తి సౌకర్యాల కల్పన పైన లేదని స్థానికులు ప్రయాణికులు చర్చించుకుంటున్నారు.



కోటి 75 లక్షలు నిధులు మంజూరు

బస్టాండ్ అభివృద్ధి పనులకుగాను కోటి 75 లక్షల నిధులు మంజూరైనట్లు గత 18 నెలల క్రితం బస్టాండ్ ఆవరణలో మాజీ శాసనసభ్యులు రాజేందర్ రడ్డి ప్రకటించారు. మార్చ్ 2023 వరకు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులు కాంట్రాక్టను ఆదేశించారు. అప్పటి నుంచి నేటి వరకు అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదని ఆరోపణ లేకపోలేదు. నిధులు ఉన్న అభివృద్ధి పని శూన్య అన్న చందముగా నియోజకవర్గంలో పాలన సాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికల్ పట్టణంలో 18 నెలలు గడుస్తున్న మంజూరైన పనులను ప్రారంభించ, అభివృద్ధికి నోచుకోకపోవడం ప్రజలు స్థానికులు చర్చించుకుంటున్నారు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారపాటి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి బస్టాండ్ లో పూర్తిస్థాయిలో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం

మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి పరిస్థితి నెలకొంది వసతుల కల్పనలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం విమర్శలకు తావినిస్తుంది చుట్టుపక్కల ఉన్న దాదాపు మూడు నాలుగు మండలాలకు 20 గ్రామాలకు ప్రధాన కూడలిగా రాష్ట రాజధాని హైదరాబాదుకు చేరుకునే 167 జాతీయ రహదారి బిందువుగా నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తుంటారు.



బదిలైన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట కార్యదర్శి కె.రవికుమార్



నవతెలంగాణ -నారాయణపేట

ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి కానీ అందరూ ఉపాధ్యాయులు పాత ప్లేస్ నుండి విడుదల చేయలేదు. తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించి బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ లో ఆదివారం జిల్లా అధ్యక్షులు కే.శివ రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్ హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పదోన్నతుల్లో నాన్ జైనింగ్ లెఫ్ట్ ఓవర్ ఖాళీలకు రెండవ విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని మల్టీజోన్ 1, 2 ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ విధానంలో ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి కానీ అందరూ ఉపాధ్యాయులు పాత ప్లేస్ నుండి విడుదల చేయలేదు. తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించి బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలని కోరారు. మోడల్ స్కూల్ బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని, కేజీబీవీ ఉపాధ్యా యులకు మినిమం బేసిక్ పే వర్తింపజేసి ఉద్యోగుల తో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేయాలన్నారు. పాఠశాలలో పారిశుధ్య కార్యక్ర మాలు గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఈ ప్రభుత్వం అలాకాకుండా చూడాలని కోరారు. జీవో 317 ద్వారా నష్టపోయిన, ఇబ్బందికి గురైన ఉపాధ్యాయుల అప్పీల్స్ ను వెంటనే పరిష్కరిం చాలని కోరారు. బడ్జెట్లో 15 శాతం నిధులను విద్యాశాఖకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇస్తామన్నా పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయా లన్నారు. బీఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.బాలాజీ, జిల్లా ఉపా ధ్యక్షులు వెంకటస్వామి, కోశాధికారి కే.భీమయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.రవికుమార్, వెంకట నాయక్, సాయప్ప, వెంకటేష్, మహేందర్ గౌడ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లు రవి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ - ధరూర్

ధరూరు మండల కేంద్రంలోని ఆదివారం బస్టాండ్ ఆవరణంలో ధరూర్ మండల కేంద్రంలో శక్తి కాంప్లెక్స్ కార్యాలయం నందు డిఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా. మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో బర్తడే కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సీసల వెంకటరెడ్డి కాపుల కుంట సుధాకర్ రెడ్డి డిఆర్ శ్రీహర్ష జాంపల్లి సుధాకర్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, వెంకటేష్ నాయుడు సంకట నాగరాజు ,వాహిద్ డ్రైవర్ వెంకట రాములు, సత్తన్న ,లాజర్ ,మమ్మద్ కాజా ,డి శ్రీనివాస్ ,సత్యం మార్లవీడు, కాంగ్రెస్ నాయకులు రమణయ్య , భీంపురం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు. యువకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : గట్టు హైదరాబాదులోని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జన్మదిన సందర్భంగా జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ఎంపీ నివాసం నందు ఎంపీ మల్లు రవి కి పూలే బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మహేష్ నాయుడు,అమరవాయి లక్ష్మన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

అద్దె భవనంలో హాస్టల్

వర్షాకాలంలో అద్దె భవనంలో వసతులు కరువు రావడంతో ఇరుకు ఇబ్బందుల్లో విద్యార్థులు ఉండలేక సమీప గ్రామాల్లోని విద్యార్థులు స్థానిక విద్యార్థులు ఇండ్లకు చేరుకొని చదువుకునే పరిస్థితిలో ఉన్నాయి. రాత్రి వేళలో విషపురుగులు కరెంటు సమస్య తదితర వంటి సమస్యలు విద్యార్థులకు పీడిస్తున్నాయి.

• అందుబాటులో లేని ఉండవెల్లి ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ ?
• నేల మీదనే విద్యా బోధనలు
• రాత్రి వేళలో విషపురుగులు



నవతెలంగాణ- ఉండవల్లి

ఉండవెల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ అద్య భవనాల్లో నడుస్తుంది. గదులు సరిగా లేకపోవడంతో మట్టి నేల మీదనే విద్యా బోధనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. హాస్టల్ వార్డెన్ అందుబాటులో స్థానికంగా ఉండకుండా కర్నూల్ లో నివాసమంటూ తనకు ఇష్టం వచ్చినప్పుడు హాస్టల్ వస్తూ వెళ్ళిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. శని, ఆదివారాలు సెలవులు కావడంతో సుమారు 100 మంది ఉండాల్సిన హాస్టల్లో రాత్రి వేళలో 10 మంది విద్యార్థులు కూడా బసచేసే దుస్థితి కన బడ లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని నూతన భావన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

స్థానికంగా వార్డెన్ ఉండాలి

హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండి విద్యార్థుల బాగోవులు చూడాల్సిపోయి వివరిస్తూ తన ఇష్టమొచ్చినప్పుడు రావడం పోవడం జరుగుతుంది. రాత్రి వేళలో విద్యార్థులకు వార్డెన్ ధైర్యం చెప్పి చదువుకునే తట్టు చదివించి విద్యార్థులు నిద్రపోయే వరకు చూడాల్సిన బాధ్యత వార్డెన్ పైన ఉంటుంది. నేడు పరిస్థితులు భిన్నంగా కనబడుతున్నాయి ఇప్పటికైనా వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని మానవపాడు ఇన్చార్జ్ హాస్టల్ వార్డెన్గా లేకుండా ఉండవెల్లి వార్డెన్ గా పూర్తి బాధ్యతలు అప్పగించి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కాస్మోటిక్ చార్జీలు ఎప్పుడొస్తాయో.

హాస్టల్లో ఉండే విద్యార్థులకు నెలనెలా కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం అందజేస్తుంది. ప్రతినెల 75 రూపాయలు చొప్పున ప్రభుత్వ అందజేస్తే వార్డెన్ మాత్రం 62 రూపాయలు ఇస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.

అద్దె భవనాలు వసతులు కరువు.

హాస్టల్లో విద్యార్థులకు అసౌకర్యాల మధ్యన చదువుకునే దుస్థితి ఏర్పడింది. పేద విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు సన్నబియ్యం లక్షల రూపా యలు కట్ చేస్తున్న ఆశయం నెరవేసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

నూతన భవ నిర్మాణాన్ని చేపట్టండి.

హాస్టల్కు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కొడుతున్నారు.

రంగయ్య గల్లాజాను అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ - గట్టు



మండలం రాయపురం గ్రామానికి చెందిన ఎద్దుల కర్రప్ప తల్లి మారమ్మ, బలిగేరా గ్రామానికి చెందిన రంగయ్య గల్లాజాను అనారోగ్యంతో మృతి చెందారు. వెంటనే విషయం తెలుసుకున్న సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఇరువురి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లం దొడ్డి రాజు నాయుడు,. రాము, మాజీ ఎంపీటీసీ రంగస్వామి,రాయపురం వీరశ్, గద్వాల కిష్టప్ప,ఈరన్న,డోల్ ఈరన్న, ఎబేల్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

మరికల్‌లో కల్తీకల్లు జోరు ?

• పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో, వివిధ గ్రామంలో కల్తీ కల్లు జోరుగా ప్రవహిస్తున్న నారాయణపేట జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామంలో యువ కులు, ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో కల్తీకల్లు సేవించి వృద్ధులు, నడవలేని పరిస్థితి దాపరిం చిందన్నారు. కల్లు తయా రీలో యూరియా, సిహెచ్ వాడుతున్నారని వాపోతున్నారు. మరికల్ బస్టాండ్ వెనుక కలు కాంపౌండ్, హరిజనవాడ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో, కల్తీ కల్లు పై చుట్టుపక్క గ్రామాలలో సీసా 10 రూపాయలు, మరికల్ పట్టణంలో సీస 15 రూపాయలు, నమ్ముతున్న ఏ ఒక్కరోజు కూడా నారాయణపేట జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవని ప్రజలు తెలిపారు.

మండల వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- మరికల్

మరికల్ మండల కేంద్రంలో ఆదివారం కురువ గేరి శివాలయం ఆవరణలో వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఎన్నిక నిర్వహించారు. ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా డి బసవరాజ్, అధ్యక్షులుగా ఎల్ తిప్పయ్య ప్రధాన కార్యదర్శిగా గట్టు బసంత్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ మల్లికార్జున్, ఆకుల మల్లికార్జున్, కోశాధికారిక శెట్టి సోమనాథ,లను ఎన్నుకున్నారు.అలాగే మరికల్ మండల యువజన కమిటీని కూడా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బెలగుంది చంద్రశేఖర్ ఉపాధ్యక్షులుగా రాయిచూర్ బసవరాజ్, ఉల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల వీరేష్, కోశాధికారిగా నెమలిక సూర్యకాంత్, సహాయ కార్యదర్శిగా నాగేష్, లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మరికల్ గ్రామ సమాజం పెద్దలు జి జగదీశ్వర్,బి వీరన్న, అయ్యప్ప,శివకుమార్, విలేకరి వీరన్న, వీరశైవ లింగయ్య కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలో ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మరికల్



ఆషాడ మాసంలో బోనాల ఉత్సవాలు ప్రజా భవన్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారిక నివాసం ప్రజా భవన్ లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి బోనం కుండను ఎత్తుకున్నారు. కార్యక్రమంలో మరికల్ కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.